01ATP17F_01ATP17F.qxd 17-08-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 18 ఆగస్టు 2023 పేజీలు : 04

# 25 వేల ఎకరాల విస్తీర్ణంలో రాగిపంట

**-రీ సర్వే నిర్దేశిత గడువులోగా పూర్తీ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఇతర ఉన్నతాధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా నందు 25 వేల ఎకరాల విస్తీర్ణంలో రాగిపంటను పండిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహార్ రెడ్డికి వివరించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, సంబంధిత కార్యదర్శులతో కలసి ఎపి సెక్రెటరియేట్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, 4జి టవర్స్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, జగనన్నకు చెబుదాం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, కలెక్టర్ కార్యాలయ అధికారులతో హాజరయ్యారు. అనంతరం అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత బవనాల నిర్మాణాలు, రీ సర్వే, హౌసింగ్, పురోగతి లక్ష్యాల మేరకు నిర్దేశించిన గడువులోపు పూర్తీ చేయాల్సి ఉంటుందన్నారు. రీ సర్వే రెండవ విడతలో భూముల రీ సర్వే పూర్తీ అయిన వాటిలో రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, క్లరికల్ కరెక్షన్స్ మాడ్యుల్‌లో పెండెన్సీ లేకుండా చూడాలని, చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రీ సర్వే గ్రామాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్‌సర్వేయర్ లాగిన్, తహశీల్దార్ లాగిన్, ఫైనల్ ఆర ఓఆర్, రాళ్ళు నాటే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తీ చేసేలా ప్రణాళిక బద్ధంగా అధికారులు పని చేయాని సూచించారు. జగనన్న పాలవెల్లువలో పశుసంవర్ధక శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా శాఖలు సమన్వయంతో చేయూత కింద లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు, పాడిపశువుల కొనుగోలు, పాల వెల్లువ కార్యక్రమంలో వాటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాల మేరకు హౌసింగ్ ఇళ్ళు పూర్తీ అయిన వాటిలో డ్రైనేజీ, త్రాగునీటి కనెక్షన్‌లు, విద్యుత్ కనెక్షన్‌లు, మ్యాజిక్ సోక్‌పిట్‌ల ఏర్పాటు తదితర మౌళిక సదుపాయల కల్పన జరగాలని జగనన్న కాలనీ వెల్కమ్ ఆర్చ్ ఏర్పాటు ఉండాలని సూచించారు. లే అవుట్ వారీగా రోజూ వారి స్టేజి కన్వర్షన్ లక్ష్యాలు నిర్దేశించుకొని అందిపుచ్చుకోవాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల షెల్ఫ్, నరేగా కింద హార్టికల్చర్ లక్ష్యాలను సకాలంలో పూర్తీ చేయాలని సూచించారు. స్వామిత్వపై ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి చూపాలన్నారు. స్పందన అర్జీలను, జగనన్నకు చెబుదాం రెవెన్యూ, గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా నాణ్యతగా పరిష్కరించాలని, అర్జీదారులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌సి రషీద్ ఖాన్, సిపిఓ విజయ్‌కుమార్, వ్యవసాయాధికారి సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ డైరెక్టర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మి,



సమావేశంలో పాల్గొన్న సర్వే సిబ్బంది

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద చేపట్టిన రీ సర్వేను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ కమీషనర్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని తారక్‌నాథ్‌కాలనీలోని ఎస్‌జెఆర్ ఫంక్షన్‌హాల్‌లో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథక ం కింద రీసర్వేపై అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని అనంతపురం, గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు, తదితర మున్సిపాలిటీలకు చెందిన వార్డు, రెవెన్యూ కార్యదర్శులు, అభివృద్ధి, ప్లాని ంగ్ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్, డైరెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద రీ సర్వేను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో 123 యూఎల్బిల్లో 96 ప్రాంతాల్లో డ్రోన్ సర్వే పూర్తి అయిందన్నారు. జిల్లాలోని మున్సిపల్ ప్రాంతాల్లో సకాలంలో రీసర్వేను ఎలాంటి లోటుపాట్లు లేని విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిలా్ల కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షపై ప్రతి ఒక్కరికి రీసర్వేపై అవగాహన పూర్తి స్థాయిలో వుండాలన్నారు. రీసర్వేలో భాగంగా చేపట్టాల్సిన వివిధ రకాల ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేందుకు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆర్‌డి పివివిఎస్ మూర్తి, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఏ విధమైన పొరపాట్లు చేయకుండా రీ సర్వే చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సుబా ్బరావు రీ సర్వేకు సంబంధించిన 23 రకాల అంశాలను కార్యదర్శులకు కూలంకషంగా తెలియచేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కమీషనర్ రమణారెడ్డి, మున్సిపాలిటీల కమీషనర్లు, అడ్మినిస్ట్రేటీవ్ ప్లానింగ్, సచివాలయం రెవెన్యూ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**5వేల కోట్లతో**

# రాప్తాడును అభివృద్ధి చేశాం

**- అది ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కంటికి కనిపించడం లేదా.. - మీరు ఎంత నిధులు తెచ్చారో లెక్కలు తీయండి**

**- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మాజీ మంత్రిపరిటాల సునీత ఆగ్రహం - రామగిరి పంచాయితీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**





భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన 5వేలకోట్ల అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కంటికి కనిపించడం లేదా అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరి పంచాయితీలో రెండవ రోజు కూడా కూడా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ.. టీడీపీ మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అందులో ఉన్న పథకాల వలన కలిగే లబ్ధిని వివరించారు. వైసీపీ ప్రభుత్వం కొంత మందికి మాత్రమే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, కానీ భవిష్యత్తులో టీడీపీ అర్హత ఉన్నత ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేరుస్తుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా సంక్షేమ పథకాలను టీడీపీ తీసుకొస్తోందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పరిటాల కుటుంం ఏం చేసిందంటూ చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. రాప్తాడు నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా చెబుతుందని సునీత అన్నారు. నియోజకవర్గంలో అక్షరాలా సుమారు 5వేల కోట్లతో అభివృద్ధికార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఇతర మౌలిక వసతులన్నీ టీడీపీ హయాంలోనే కల్పించామన్నారు. కనీసం సొంత గ్రామానికి రెడ్డు వేయించలేని స్థితిలో ఉన్న నువ్వా మమ్మల్ని విమర్శించేది. మా హయాంలో అభివృద్ధి కనిపించడం లేదంటే.. కళ్లు ఉండి మీరు చూడలేకపోతున్నారని సునీత వ్యాఖ్యానించారు.

## రైతుల సంక్షేమానికి

# ఎంతో కృషి చేస్తున్నాం

**- సబ్‌స్టేషన్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**



సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరం తరం పాటుపడడం జరుగుతుందని అదే విధంగా రాప్తాడు నియోజ కవర్గం లోని రైతుల అభివృద్ధి కోసం పేరూరు డ్యామ్‌కు నీరు తీసుకవచ్చి అట్టడుగు వర్గాల వారిని కూడా రైతులుగా తీర్చి దిద్దాడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అనంత రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ సమీపంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, నాయకులు, అధికా రులతో కలసి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు 3నెలల్లో పూర్తి కావడం జరుగుతుందని రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా అవుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి 50 వేలు వ్యవసాయ కనెక్షన్లు ఇస్తే జగన న్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే జిల్లా వేల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. గుహలకు విద్యుత్ అవసరాలకు ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిఎం వైఎస్ జగనన్న నాయకత్వంతోని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుం దన్నారు. పరిటాల తరం కానిది పేరూరు డ్యామ్‌కు నీళ్ళు ఇచ్చి నీరుపిం చమ న్నారు. అభివృద్ధిలో గత ప్రభుత్వం కంటే చాలా ముందున్నామన్నారు. ప్రజ ల వద్దకు ధైర్యంగా వెళ్లి ఓట్లు అడిగేలా సిఎం అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించారన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణమయ్యే ఇళ్లకువిద్యుత్ అవసరా లు తీర్చేందుకు ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడు తుందన్నారు. నియో జకవర్గంలో 20,351 మందికి హెచ్‌ఓడిఎస్ కింద అగ్రీకల్చర్ సర్వీస్‌లు ఇచ్చామని వీటీ వలన ప్రతి రైతుకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ అంద జేసేలా చర్యలు తీసుకుంటు ప్రతి రైతుకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తాగు నీటీ పథకాలు, పంచాయితీలకు, ప్రజల అవసరాలకు విద్యుత్ అందిం చేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్లు నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెడ్పటిసి చంద్రకుమార్, మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్ కుమార్, సర్పంచులు గార్లదిన్నె కృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, పూలకుంట కృష్ణారెడ్డి, ఎంపి టిసిలు వడ్డే శ్రీనివాసులు, సందీప్ యాదవ్, ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ సోమశేఖర్, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, విఆర్‌ఓ జయప్రకాష్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో గుండాల తండా..

**❖ వీధి లైట్లు కరువైన వైనం.. ❖ గుక్కడి నీరు కోసం అల్లాడుతున్న ప్రజలు ❖ రోడ్లు డ్రైనేజీ సమస్యలు..**

**❖ ఒక్క ఛాన్స్ అంటే ఓట్లు వేసి మోసపోయాం.. ❖ అడవి ప్రాంత గ్రామాన్ని అభివృద్ధి చేసేది మరిచారు**

**❖ బాబుని గెలిపించుకుంటాం.. గ్రామ ప్రజలు ❖ త్వరలోనే గ్రామసమస్యలను పరిష్కరిస్తాం**

**❖ గుండాల తాండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెటీ కార్యక్రమంలో తేదేపా సీనియర్‌నేత పిజెఆర్**









భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న తేదేపా సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో**

అంధకారంలో గుండాల తాండ గ్రామం అని కనీసం వీధిలైట్లుకూడా లేవని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ మండలం గుండాల తాండ గ్రామంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విచ్చేసిన జీవానందరెడ్డిని గజమాలతో ఘన స్వాగతంపలికే హారతులు పట్టారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరిగి తేదేపా హామీల గురించి ప్రజలకు వివరించారు. మహిళా శక్తి అక్క చెల్లెమ్మలందరికీ భవిష్యత్తులో మహాశక్తి పథకం అండగాఉంటుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో బాబు ముందుంటారన్నారు. రైతన్నల క్షేమం కోరేది తేదేపా మాత్రమే అన్నారు. గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మమ్మల్ని గెలిపించుకుని తెలుగుదేశ ంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అక్కడ స్థానిక ప్రజలు జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. అడవి ప్రాంతంలో ఉన్న మా గ్రామం వీధజలైట్లు కరువయ్యాయని రాత్రి సమయంలో పాములు పురుగులు రోడ్లమీదికి వస్తున్నాయని భయం భయంగా బ్రతుకుతున్నామన్నారు. గుక్కెడి నీరు కోసం అధికారులను నాయకులను ఎన్నిసార్లుమొరపెట్టుకున్నాస్పందించనిపాపాన పోలేదన్నారు. రోడ్లుచాలా అధ్వానంగా ఉన్నాయని డ్రైనేజీ సమస్య ఎక్కువగాఉందని వారి గోడును జీవానందరెడ్డికి తెలిపారు. త్వరలో గ్రామ సమస్యలుపరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జీవానందరెడ్డి హామీతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటాం 4**

**ప్రజల చెంతకే పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం - ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే 4**

**పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు - ఎస్పీ కె.శ్రీనివాసరావు 4**

02ATP27_02ATP27.qxd 17-08-2023 PM 10:22 Page 1



## 19వ తేదినుంచి శ్రావణ మొదటి శనివారం ప్రారంభం


ప్రత్యేక పూజలు అందుకుంటున్న స్వామి

**బొమ్మనహాళ్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** శ్రావణ మాసం ప్రారంభమై 19వ తేది మొదటి శనివారం ప్రారంభం అవుతున్నందున మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజినేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌక ర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో శ్రీ వ్యాసరాయలచే ప్రతిష్ట గావించిన కసాపురం, నేమకల్లు, మురిడి ఆంజినేయస్వామిల దేవస్థా నాలను ఒకే రోజు, ఒకే నక్షత్రంలో ప్రతిష్టించ బడ్డాయని అందుకోసం శ్రావణ మాసంలో 3వ దేవస్థానా లు ఒకే రోజు దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. స్వామి వారి దర్శనార్థం జిల్లాలోని అన్ని డిపోల నుంచి హనుమాన్ దర్శన్‌పేరుతో బస్సు లు నడపబడుతాయని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచు పరమేశ్వర, ఆలయ ప్రధాన అర్చకులు వైద్యం అనిల్‌కుమార్ శామ్యూల్, అన్నదాన కమిటీ చైర్మన్ పూజారి రామాంజినేయులు, మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓబన్న, పెద్దలు పాల్గొన్నారు.

## విద్యకు పేదరికం అడ్డు రాకూడదు

- డాక్టర్ కావాలన్న విద్యార్థిని జోత్న సంకల్పానికి ఉపాధ్యాయుడు బద్యేనాయక్ ఊపిరి


విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

**శెట్టూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త** మండలంలోని మాకొడికి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బద్యేనాయక్ ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన మేల్పుల జోత్స్నకు కర్నూలు మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటాలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది. అయితే విద్యార్థినీ సీటు కోసం రూ.1.50 లక్షలు అవసరం కాగా తండ్రి కూతురు కోసం దాదాపు 1.25 లక్షలు సిద్ధం చేశారు. 25వేలు లేక పోవడంతో కౌన్సిలింగ్ వెళ్లలేక డాక్టర్ చదవాలన్న కోరిక మధ్యలోనే ఆగిపోయే సమయానికి విషయం తెలుసుకున్న బద్యేనాయక్ 10వేలు, మిత్రుడు ఎన్ఆర్ఐ నెమిలి పుల్లారెడ్డి రూ.10వేలు, యూనియన్ బ్యాంకు లోకేష్ 5వేలతో ఆ విద్యార్థినికి అందించి ఆశలు చిగురించేలా చేశారు. దీంతో విద్యార్థిని తల్లి, దండ్రులు మీకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, మీరు నేడు చేసిన సాయం మరువలేనిదని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగనన్న శాశ్వత భూ-హక్కు భూ-రక్ష గ్రామసభ


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 17 ప్రభాతవార్త :** చెలిమేల్లిలో జగనన్న శాశ్వత భూ-హక్కు భూ-రక్ష అవగాహన గ్రామసభ ను తహశీల్దార్ బాల కిషన్ ప్రారంభిం చారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ భూమిని గ్రామ సర్వేయర్ సూచించిన సర్వేనెంబర్‌లోని రైతులు తమ పొలాలలోకివెళ్ళి హద్దులు భూమిపై వున్న సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలు తమకున్న పొలాలను హద్దులు చపి వారి భూమిని దగ్గరుండి గుర్తించుకొని శాశ్వతంగా భూ సమస్యలు లేకుండా చసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం సమగ్ర భూసర్వే నిర్వహిస్తుందని ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## చీనీ తోటలను నరికివేయడం దుశ్చర్య

**తాడిమర్రి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలంలోని మరిమాకులపల్లి గ్రామానికి చెందిన కురబ చిన్న గంగన్నకు చెందిన వ్యవసాయ తోటలో 25 చెట్లు నరికి వేయడం దుశ్చర్యగా పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తికి చెందిన సత్యసాయి జిల్లా కురుబ సంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ, జంగాలపల్లి పెద్దన్న వ్యవసాయ చీనీ తోటను పరిశీలించి రైతును పరామర్శించారు. కుటుంబానికి భరోసా కల్పించారు. మేమంతా కుటుంబానికి అండగా ఉంటామని ఓదారా ్చరు. రైతులు చిన్నగంగన్నఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ సంఘటనకు పాల్పడ్డారని ఇది సమంజసం కాదన్నారు. పొట్టకూటి కోసం జీవనోపాధి కోసం వ్యవసయం చేసుకునే గంగన్న కుటుంబానికి ఈ సంఘటన ఆందోళన కలిగిస్తుందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మారుతి, సీఐటియు నాయకులు బాషా, జిల్లా కురుబ సంఘం నాయకులు కాటమయ్య, ప్రభాకర్, నారాయణస్వామి, గంగన్న తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.


చీనీ తోటను పరిశీలిస్తున్న దృశ్యం

## ఎస్‌పిని కలుసుకున్న పదోన్నతి పొందిన పోలీసులు




ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డితో పదోన్నతులు పొందిన ఎస్ఐలు దృశ్యం

**పుట్టపర్తి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఎస్ఐలుగా పని చేస్తూ సిఐలుగా పదోన్నతి పొందిన పోలీసులు గురువారం మర్యాదు పూర్వకంగా కలుసుకున్నారు. ముదిగుబ్బ ఎస్ఐగా పని చేస్తున్న హెమంత్‌కుమార్, కియా ఎస్ఐ వెంకటరమణ, బత్తలపల్లి ఎస్ఐ వెంకట శ్రీహర్షలు సిఐలుగా పదోన్నతులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌పి వారికి అభినందనలు తెలియజేశారు.

## గ్రామాలలో మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి..

- దిశ డిఎస్‌పి కెవిఎన్ వరప్రసాద్


మాట్లాడుతున్న దిశ డిఎస్పీ కెవిఎన్. వరప్రసాద్

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** గ్రామాల్లో మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, దిశ డిఎస్పీ ్ర కెవిఎన్.వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రామగిరి సర్కిల్ పరిధిలోని మహిళా పోలీసులకు చెన్నై కొత్తపల్లి ఎంపిడిఓ సమావేశ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ డిఎస్పీ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ఇప్పటి నుంచి అప్రమత్తంగా ఉండాలని అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిఘాఉంచి ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్‌హెచ్ఓ లకు సమాచారం అందించాలని, సూచించారు. అలాగే విధి నిర్వహణలో పేర్కొన్న విధంగా సక్రమంగా విధులను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే గ్రామాల గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు యువకులకు దిశ యాప్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నైకొత్తపల్లి ఎస్సై శ్రీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు


మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న దృశ్యం

**తాడిమర్రి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** తాడిమర్రి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్య తలు నిర్వహిస్తున్నప్రతాప్‌కు ఉత్తమ అవార్డు లభించింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి గుమ్మనూరు జయరామ్ నుంచి ఆయన అవార్డు అందుకున్నారు. ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది ప్రతాప్‌కు అవార్డు రావడాన్ని అభినందించారు.

## ఫారెస్ట్ అధికారులకు సవాళ్లుగా మారిన వరుస చిరుతల మృతి

- చిరుతల మృతితో ఆందోళన చెందుతున్న గ్రామస్తులు


మృతి చెందిన చిరుత,

**మడకశిర టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోళవాయి గ్రామం సమీపంలో ఉన్నటువంటి కాకుల కొండలో రెండు చిరుతలు మృతి చెందాయి. బుధవారం ఉదయం ఒక చిరుత మృతిచెందగా మరో 24 గంటలు గడవక ముందే మరో


చిరుతల మృతి పట్ల ఆరా తీస్తున్న ఫారెస్టు అధికారులు

చిరుత మృతిచెందింది. ఫారెస్టు అధికారులకు సవాలుగా మారింది. వాటి మరణాలపై పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. మరో చిరుత కళేబరం బయటపడింది. దీని పక్కనే మేక కళేబరం లభ్యమైంది. జిల్లా డిఎఫ్ఓ రవీంద్రారెడ్డి, పెనుకొండ, సబ్ డిఎఫ్ ఆనంద్, రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి, వెటర్నరీ డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డిలు విషయం తెలుసుకుని ఘటన స్థలాన్ని పరిశీలించి చిరుత కళేబరాన్ని పరీక్ష కోసం మడకశిరకు ఫారెస్ట్ కార్యాలయంకు తరలించారు. నిన్న, నేడు రెండు చిరుతల కలేబరాలు బయటపడటంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరణించినవి పిల్ల చిరుతలు. వాటి తల్లి పెద్దపులి ఈ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లుప్రజలు పేర్కొన్నారు. మరణించిన పిల్ల చిరుతలు, వాటి తల్లి పెద్ద పులి ఈ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లుప్రజలు పేర్కొన్నారు. ఫారెస్టు అధికారులుచర్యలు చేపట్టివన ్య ప్రాణాల నుంచి ప్రజలను రక్షించాలని గ్రామస్తులు కోరారు. జిల్లా అధికారి డిఎఫ్ఓ, రవీంద్రారెడ్డి మాట్లాడుతూ. మృతి చెందిన చిరుతలు ఒకటి ఆడ, మరొకటి మగ, వీటి వయస్సు దాదాపు 18 నెలల ఉండవచ్చు. రెండు ఒకేసారి మరణించి ఉండవచ్చున్నారు. నిన్నటి దినం ఒకటి బయటపడింది, నేడు సమీప ప్రాంతంలో మరో చిరుత కళేబరం లభ్యమైందన్నారు. కళేబరాలు నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం జరుగుతుందన్నారు. తద్వారా చిరుతలకు మరణాలు ఎలా సంభవించిందో గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు. వన ్య ప్రాణులు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. డిఎఫ్ వెంట ఫారెస్టు ఆఫీసర్లు కుళ్లాయప్ప, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# తాగునీటి పథకంకు నిధులు మంజూరు




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ భాస్కర్‌బాబు ,బీమాపై ఏఓను నిలదీస్తున్న ఎంపిటీసీలు , సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సలహాదారుడు.

**డి.హిరేహాళ్ ఆగస్టు 17 ప్రభాతవార్త** డి.హిరేహాళ్ మండలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీరామరెడ్డి పథకం ద్వారా నిధులు మంజూరయ్యాని ఎంపీడీఓ భాస్కర్‌బాబు తెలిపారు. గురువారం డి.హిరేహాళ్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మల్లాపురం పవిత్ర అధ్యక్షతన ఎంపీడీఓ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 22 గ్రామాల్లో తాగునీరు అందించేందుకు జలజీవన మిషన్ పథకం ద్వారా రూ.42కోట్లు నిధులు మంజూర య్యాయని ఆయన సభ్యులకు చెప్పారు. పనులు సకాలంలో ముగించి వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించి మండలంలోని 30 గ్రామాలకు తాగునీరు అందించి ప్రజలకు తాగునీటి ఎద్దడిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గడప గడప, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 2 కోట్లతో 16 పంచాయ తీల పరిధిలో సి.సి. రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన సభ్యులకు వివరించారు.

**వంటల బీమా పై నిలదీసిన తెదేపా ఎంపిటీసీలు :** రాయదుర్గం, కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో వేరుసెనగ పంటకు అధిక శాతం బీమా రావడం ఎంటీ డి.హిరేహాళ్ మండలంకు రాకపోవడం ఏంటని మురడి ఎంపీటీసీ గంగాధర ఏఓ కిశోర్‌కుమార్‌రెడ్డిని నిలదీశారు. రైతులకు మీరు అందుబాటులో ఉండక పోవడమే పంటల బీమాకు గండి పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టితో రబీ పత్తి పంట తీవ్ర నష్టం వాటిల్లిందని పరిహారం అందించి రైతులకు బాసటగా నిలువాలని చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఏఓ ను కోరారు. ఖరీఫ్ వర్షాధార పంట వర్షాభావంతో ఎండుతోందని వాటికి నీరు అందించేందుకు ప్రయత్నాలు సాగాంచాలని ఆయన కోరారు. మండలంలోని 16 పంచాయతీలకు ఎన్‌పిఎ, పిఎంఎవై, ఓన్‌సైట్ కింద 1106 పక్కాఇళ్ళు మంజూరయ్యాని గృహనిర్మాణ శాఖ ఏఈ రంగస్వామి సభ్యులకు తెలిపారు. వెలుగు, ఉపాధి హామీ, హెల్త్, రెవెన్యూ, ఐసీడీఎస్ శాఖల అధికారులు తమ శాఖల పరంగా గత మూడు నెలల్లో పాలనా పరంగ సాధించిన అభివృద్ధిని వివరించారు.

**సమన్వయంతో అభివృద్ధి**

పార్టీల కతీతంగా సభ్యులందరు మన మండలాన్ని అభివృద్ధి పరుచుకుందామని ఎంపీపీ సలహాదారుడు మల్లాపురం హొన్నూరుస్వామి సభ్యులకు సూచించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో తారతమ్యం లేకుండ గ్రామాల్లో సి.సి.రోడ్లు, డ్రైనేజీలు, పక్కాళ్ళు, తాగునీరు లాంటి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందుదామని ఆయన సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హసీనాబాను, మండల ఉపాధ్యక్షుడు లింగయ్య, తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, ఈఓఆర్‌డీ బలరాంరావు, వైద్యాధికారులు నజ్‌నీన్, జశ్వంత్, ఎంపీహెచ్‌ఈఓ రాజశేఖర్, ఏఈ హరిక్రిష్ణ, ఏపీపీఓ రామకృష్ణ, ఏపీఎం మధుసూధన్, మైనార్టీ సభ్యులు రహంతుల్లా, సర్పంచిలు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ డిఎస్పీగా అవార్డు అందుకున్న శ్రీనివాసులు సేవలు అద్భుతం


శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉత్తమ డిఎస్పీగా అవార్డు అందుకున్న శ్రీనివాసులు సేవలు అద్భుతం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం,రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి ప్రశంసలు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి చేతులు మీదుగా అందుకున్న సందర్భంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవకుడు చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తు గతంలో కూడా రాష్ట్రపతి అవార్డులు అందుకున్నారని సీనియర్; హానెస్ట్ పోలీస్ ఆఫీసర్‌గా శ్రీనివాసులు సేవలు అద్భుతం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శారదాంబ సోదరలు ఓబుళరాజు, స్వాతంత్ర్య సమరయోధులు హందీ సదస్సు అల్లుడు నారాయణ, సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, వెటర్నరీ మల్లికార్జున, మల్లికార్జున పల్లి దోన తిమ్మప్ప, తప్పల్ బాబా, చర్చ్ సెక్రటరీ రోజ్లీ రాజేష్, స్వరూప్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## వన్నూరుస్వామికి ప్రత్యేక చదివింపులు


ప్రత్యేక చదివింపులు అందుకుంటున్న స్వామి

**బొమ్మనహాళ్, ఆగస్టు 17 ప్రభాత వార్త :** మండ లపరిధిలోని దర్గా హొన్నూరు గ్రామం లో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ వన్నూరు స్వామి దర్గాలో గురువారం స్వామివారికి ప్రత్యేక చదివింపులు (పాతెహా) నిర్వహించినట్లు దర్గాపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రతి గురువారం భక్తాదులు కర్ణాటక, ఆంధ్ర, చుట్టుపక్కల గ్రామల నుంచి దర్గాకు చేరుకుని రాత్రి దర్గాలో నిద్రించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని వారు తెలిపారు. భక్తుల కోరికలు నెరవేరిన వారు శుక్రవారం కందోరి వండి స్వామికి చదివింపులు నిర్వహించి భక్తాదులకు ఉచితంగా ప్రసాదం అందిస్తారని స్వామి దర్శనార్థమై వచ్చిన భక్తాదులకు దర్గా పెద్దలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం


రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**మడకశిర టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మడకశిర రోటరీ క్లబ్ హిందూపురం రోటరీ క్లబ్, చార్టర్డ్ అకౌంటెన్స్ అసోషియేషన్, అనంత పురం బ్రాంచి వారి ఆధ్వ ర్యంలోవనమహోత్స వం కార్యక్రమం మడకశి ర మండలం సిద్ధగిరి గ్రామం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు మడకశిర, హిందూపురం, చార్టర్డ్ అకౌంట్స్ అసోషియేషన్ సభ్యులు పాల్గొ ని వివిధ రకాల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరుచెట్లను పెచాలనిచెట్లను పెంచడం మూలంగా పచ్చని వాతావరణం కలిగి ఉండడంతోపాటు వర్షాలు సైతం సమృద్ధిగా కురిసె అవకాశం ఉందని కావున ప్రతి విద్యార్థి మీ ఇంటి ముందు చెట్లను విరివిగా పెంచి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చెట్లు పెంచడం వల్ల గాలి, నీడ, పూలు, పండ్లు ఆహారం సైతం అందిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని రోటరీ క్లబ్ అధ్యక్షులు యన్.పుట్టకామప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఎడిసిసి ఉపాధ్యక్షులు సిద్ధగిరి ఆందన్ రంగారెడ్డి, సీనియర్ న్యాయవాది కె.అశ్వర్థనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, మడకశిర రోటరీ సభ్యులు లోకేష్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బద్రి కుటుంబాన్ని ఆదుకుంటాం

మాజీ మంత్రి పరిటాల సునీత

**కనగానపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు బద్రి నారాయణ 60సంవత్సరాలు గురువారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత మృతుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బద్రనారాయణ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరసా ఇచ్చారు. ఆమె వెంట టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య టిడిపి నాయకులు ఉన్నారు.

## ఇరుకు రోడ్డుపై ఇబ్బంది పడుతున్న ప్రయాణీకులు


రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు

**కంబదూరు, ఆగస్టు 17,ప్రభాతవార్త:** అసలే ఇది ఇరుకు రోడ్డు ఆ రోడ్డుపై ప్రయాణం చేయా లంటే వాహనదారులు పడుతున్న ఇబ్బంది అంతా ఇంతా కాదు కంబదూరు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై వాహనదారు ప్రయాణం చేయాలంటే నరకంగా భావిస్తున్నారు.ఆ రోడ్డు తక్కువుగా వెగల్పు ఉండడంతో బస్సులు ఇతర వాహనాలు రోడ్డు దాటేందు కు చాలా సమయం పడుతుందనీ ప్రయానికులు వాపోతున్నారు.తరచుగా రోజుకు వందలాది మంది ప్రయాణికులు రోడ్డు దాటుకోని వెళ్లుంటారనీ ఈ క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. గతంలో కూడా ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరిగినప్పటికి రోడ్డు భవనాల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రజలు పలు మార్లు రోడ్డు భవనాల శాఖ అధికారులకు అర్జీలు ఇచ్చినప్పటికి ఏ మాత్రం పెడచెవిన పెట్టడం లేదని వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి రోడ్డు విస్తీర్ణం కోరకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నాను.

## ఎరుకల సంఘం తాత్కాలిక మండల అధ్యక్షునిగా సుబ్బరాయుడు


తాత్కాలిక మండల అధ్యక్షునిగా సుబ్బరాయుడును ఎన్నుకున్న దృశ్యం

**కంబదూరు,ఆగస్టు 17,ప్రభాతవార్త:** మండల ఎరుకల సంఘం తాత్కాలిక అధ్యక్షుడుగా సుబ్బ రాయుడును జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ ఎస్సీ,ఎస్టీ సమస్యలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ జేఏసి తాలుకా అధ్యక్షులు చెలిమప్ప,మండల అధ్యక్షులు డాబా రమేష్,మారెన్న,సత్తి, రాము,నరసింహులు,నాగరాజు,రవి పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన దక్షిణ మధ్యరైల్వే అధికారులు


రైల్వే పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**కంబదూరు,ఆగస్టు 17, ప్రభాతవార్త:** కంబదూరు లో నూతనంగా నిర్మాణం చేపట్టిన రైల్వే స్టేషన్‌ను గురువారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ విపుల్ యుగెల్ దార్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్ సాయి సందర్శించారు.ఈ సందర్భంగా వారు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్‌ను రైల్వే రోడ్డు నాణ్యతను,డ్రైనేజి పనులను టికెట్ కౌంటర్‌ను పరిశీలించారు.రైల్వేపనులు పూర్తి అయినట్లయితే త్వరలోనే కంబదూరుకు రైలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

## పభుత్వ స్థలాల్లో అక్రమ త్రవ్వకాలు ఆపాలి

- ఎస్సీఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి


తహశీల్దార్‌కు వినతి ఇస్తున్న జేఏసి నాయకులు

**కంబదూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న అక్రమ త్రవ్వకాలు ఆపాలని ఎస్సీ,ఎస్టీ జేఏసీ తాలుకా అధ్యక్షుడు చెలి మప్ప, కంబదూరు మండల అధ్యక్షుడు డాబా రమేష్ ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసి నాయకులు మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదలకు పంపిణి చేసిన ఇళ్ల స్థలాల్లో కొందరు వ్యక్తులు కంబదూరు మండలంలో పలు చోట్ల జగనన్న లేఅవుట్‌లో ఎలింటి అనుమతులు లేకుండా అక్రమంగా త్రవ్వకాలు చేపడుతున్నారని జేఏసి వారు ఆరోపించారు.రెవెన్యూ అధికారులు ఇలాంటి ఆక్రమాలను అరికట్టి,తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మిగిలిన లబ్దిదారులను గుర్తించి ఇంటి స్థలాలను పంపిణి చేయాలని కోరారు.లేని పక్షంలో ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వెల్లడించారు.మండల కార్యదర్శి నాగరాజు,శివ,నరసింహులు, నాగరాజు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

